रेलवे भर्ती बोर्ड | RAILWAY RECRUITMENT BOARD
सीईएन ०१/२०२६ सहायक लोको पायलट (एएलपी) के पद पर भर्ती
CEN 01/2026 Recruitment of Assistant Loco Pilot (ALP)

Test Date	03/11/2026
Test Time	9:00 AM - 10:00 AM
Subject	RRB ALP 2026 CBT 1

*** Note**
Correct Answer will carry 1 mark per Question.
Incorrect Answer will carry 1/3 Negative mark per Question.

1. Options shown in green color with a tick icon are correct.
2. Chosen option on the right of the question indicates the option selected by the candidate.

Section : **RRB ALP**

Q.1 క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడ్డాయి. ప్రకటనలను జాగ్రత్తగా చదవండి మరియు సరైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

ప్రకటన I: భౌతికంగా వేర్వేరు భాగాలను కలిగి ఉన్న మిశ్రమాలను మరియు ఏకరీతి కూర్పు(సంఘటనం) లేని మిశ్రమాలను విజాతీయ మిశ్రమాలు అంటారు.
ప్రకటన II: సోడియం క్లోరైడ్ మరియు ఇనుప రజను, లవణం మరియు సల్ఫర్ మరియు చమురు మరియు నీటి మిశ్రమాలు విజాతీయ మిశ్రమాలకు ఉదాహరణలు.

Ans
✗ A. ప్రకటన I సత్యం కానీ ప్రకటన II అసత్యం.
✗ B. ప్రకటనలు I మరియు II రెండూ అసత్యం
✗ C. ప్రకటన I అసత్యం, కానీ ప్రకటన II సత్యం.
✓ D. ప్రకటనలు I మరియు II రెండూ సత్యం

Q.2 A, B, C, I, J, K మరియు L అనే ఏడుగురు వ్యక్తులు ఉత్తరాభిముఖంగా ఒక వరుసలో కూర్చున్నారు.
L మరియు K ల మధ్య ఐదుగురు వ్యక్తులు మాత్రమే కూర్చున్నారు. C అనువ్యక్తి K కి తక్షణ ఎడమవైపున కూర్చున్నాడు. C మరియు A మధ్య ఒక వ్యక్తి మాత్రమే కూర్చున్నాడు. J అనువ్యక్తి I కి ఎడమవైపున ఏదో ఒక స్థానంలో, కానీ B కి కుడివైపున ఏదో ఒక స్థానంలో కూర్చున్నాడు. వరుసలో ఎడమ చివర నుండి మూడవ స్థానంలో ఎవరు కూర్చున్నారు?

Ans
✗ A. A
✗ B. C
✗ C. I
✓ D. J

Q.3 వనరాజ్ వయస్సు అతని కుమారుడి వయస్సుకి మూడు రెట్లు మరియు అతని కుమార్తె వయస్సు కుమారుడి వయస్సు కంటే 3 సంవత్సరాలు తక్కువ. 3 సంవత్సరాల క్రితం వీరి ముగ్గురి వయస్సుల మొత్తం 123 సంవత్సరాలు అయినచో, వనరాజ్ ప్రస్తుత వయస్సు (సంవత్సరాలలో):

Ans
✗ A. 41
✗ B. 48
✗ C. 78
✓ D. 81

Q.4 ఒక ఆన్‌లైన్ అభ్యాస వేదిక నివేదిక ప్రకారం, ఒక పెద్ద విద్యార్థుల సమూహం యొక్క గణిత సగటు స్కోరు 68 మరియు మధ్యగత స్కోరు 72 గా కలదు. ఈ దత్తాంశానికి అనుభావిక సంబంధం వర్తిస్తుందని భావిస్తే, అత్యంత సంభావ్య బహుళకం ఎంత?

Ans
- ✗ A. 84
- ✗ B. 88
- ✓ C. 80
- ✗ D. 76

Q.5 గ్యామెటోజెనెసిస్ వరుసగా మానవ పురుష మరియు స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాలలో ఎక్కడ జరుగుతుంది?

Ans
- ✗ A. మూత్రనాళం మరియు అండాశయాలలో
- ✓ B. వృషణాలు మరియు అండాశయాలలో
- ✗ C. వృషణాలు మరియు ఫెలోపియన్ నాళంలో
- ✗ D. మూత్రనాళం మరియు గర్భాశయ ముఖద్వారం వద్ద

Q.6 ఒక దుకాణదారుడు ఆరు ఒకేలాంటి మొబైల్ ఫోన్‌లను ₹75,000 కి కొనుగోలు చేశాడు. వాటిలో రెండింటిని ₹54,000 కి అమ్మేశాడు. అమ్మిన రెండు మొబైల్ ఫోన్‌లపై అతని లాభ శాతం ఎంత?

Ans
- ✗ A. 119%
- ✗ B. 118%
- ✓ C. 116%
- ✗ D. 117%

Q.7 క్రింద రెండు సంఖ్యా సమితులు ఇవ్వబడ్డాయి. ప్రతి సంఖ్యల సమితిలో, మొదటి సంఖ్యపై ఒక నిర్దిష్ట గణిత పరిక్రియ చేయడంతో రెండవ సంఖ్యను పొందుతాము. అదేవిధంగా, రెండవ సంఖ్యపై ఒక నిర్దిష్ట గణిత పరిక్రియ చేయడంతో మూడవ సంఖ్యను పొందుతాము మరియు మిగిలినవి ఈ విధంగానే ఉంటాయి. ఇచ్చిన ఐచ్చికాలలో ప్రశ్నలోని అదే పరిక్రియల సమితిని ఏది అనుసరిస్తుంది?
(గమనిక - పరిక్రియలకై రెండు/మూడు అంకెల సంఖ్యను విడివిడి అంకెలుగా విడగొట్టలేము. ఉదా. 37 తర్వాత 10 వస్తే, దానిని (3 + 7 = 10) అని అంకెలను విడదీసి కూడకూడదు. 37 అనే పూర్తి సంఖ్యపైనే ఏదైనా లెక్క చేయాలి)
18 - 14 - 70 - 73
11 - 7 - 35 - 38

Ans
- ✗ A. 50 - 45 - 225 - 231
- ✗ B. 50 - 47 - 188 - 195
- ✓ C. 18 - 14 - 70 - 73
- ✗ D. 2 -2 -14 -8

Q.8 7-అంకెల సంఖ్య అయినట్టి 33A292B అనేది 12 చే భాగించబడితే, (A + B) యొక్క కనిష్ట విలువ ఎంత?

Ans
- ✗ A. 5
- ✓ B. 2
- ✗ C. 4
- ✗ D. 3

Q.9 ఈ ప్రశ్న కింది పదాలపై ఆధారపడి ఉంది.
BIG FAN JET ROD
ప్రతి పదంలోనూ, ప్రతి అచ్చు ఆంగ్ల అక్షరమాల క్రమంలో దానికి తక్షణ ముందున్న అక్షరంతోనూ, ప్రతి హల్లు ఆంగ్ల అక్షరమాల క్రమంలో దానికి తక్షణ తర్వాత ఉన్న అక్షరంతోనూ మార్చబడుతుంది. ఇలా ఏర్పడిన అక్షర సమూహాలలో ఎన్ని హల్లుతో మొదలై హల్లుతో ముగుస్తాయి?

Ans
- ✓ A. 1
- ✗ B. 2
- ✗ C. 4
- ✗ D. 3

blackbook

Q.10 ఒక నిర్దిష్ట తర్కాన్ని అనుసరించి 14 అనునది 70కి సంబంధం కలిగి ఉంది. అదే తర్కాన్ని అనుసరించి, 22 అనునది 110కి సంబంధం కలిగి ఉంది. అదే తర్కాన్ని అనుసరించి ఇవ్వబడిన ఐచ్ఛికాలలో 55 అనేది దేనికి సంబంధం కలిగి ఉంది?
(గమనిక: సంఖ్యలను విడివిడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై పరిక్రియలు చేయాలి. ఉదా. 13 కి కలపడం/13 నుంచి తీసివేయడం/13 తో గుణించడం వంటి పరిక్రియలను 13 పై చేయవచ్చు కానీ 13ని 1 మరియు 3గా విడగొట్టి, ఆపై 1 మరియు 3లపై గణిత పరిక్రియలు చేయడం అనుమతించబడదు.)

Ans
- ✗ A. 225
- ✗ B. 235
- ✗ C. 255
- ✓ D. 275

Q.11 '+' అంటే '−', '−' అంటే '×', '×' అంటే '÷', '÷' అంటే '+' అయితే, కింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది వస్తుంది?

23 ÷ 75 × 5 − 4 + 28 = ?

Ans
- ✗ A. 56
- ✗ B. 54
- ✗ C. 57
- ✓ D. 55

Q.12 ఒక టోకు పండ్ల వ్యాపారి ఒక ఆపిల్ బుట్టను ₹8,000కి కొనుగోలు చేసి, దానిని 25% లాభానికి అమ్మినచో, వ్యాపారి పొందిన లాభం (₹లో) ఎంత?

Ans
- ✗ A. 2,500
- ✗ B. 1,600
- ✓ C. 2,000
- ✗ D. 3,000

Q.13 ఇవ్వబడిన శ్రేణిని తార్కికంగా పూర్తి చేయడానికి ప్రశ్న గుర్తు (?) స్థానాన్ని కింది ఏ అక్షర-సంఖ్య సమూహాలు భర్తీ చేస్తాయి?

FIG 50 CFD 58 ZCA 66 WZX 74 ?

Ans
- ✓ A. TWU 82
- ✗ B. TVT 81
- ✗ C. TXT 84
- ✗ D. TUW 87

Q.14 ఈ ప్రశ్న క్రింద ఇవ్వబడిన ఐదు, మూడు అంకెల ఆధారంగా ఉంది.
(ఎడమ) 579 513 520 297 273 (కుడి)
(ఉదాహరణ-697 – మొదటి అంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)

గరిష్ట సంఖ్యలోని రెండవ అంకెను కనిష్ట సంఖ్యలోని రెండవ అంకెకు కలిపితే వచ్చే ఫలితం ఎంత?

Ans
- ✓ A. 14
- ✗ B. 13
- ✗ C. 15
- ✗ D. 17

Q.15 ఆంగ్ల అక్షరక్రమం ఆధారంగా, ఒక నిర్దిష్ట పద్ధతిలో **FCBY** అనేది **CZYV** కి సంబంధించిన విధంగానే, **HEDA** అనేది **EBAX**కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరించి, **KHGD** అనేది ఈ క్రింది వాటిలో దేనికి సంబంధించినది?

Ans
- ✗ A. HECA
- ✗ B. HFCJ
- ✓ C. HEDA
- ✗ D. HDCA

black book

Q.16 ధ్వని వేగం గురించి క్రింది ప్రకటనలలో ఏది సరైనది?

Ans
✗ A. ఘనపదార్థాలు, ద్రవాలు మరియు వాయువులలో ధ్వని వేగం ఒకే విధంగా ఉంటుంది
✓ B. ఒక యానకంలో ధ్వని యొక్క వేగం దాని ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ పెరుగుతుంది
✗ C. ఏ యానకంలోనైనా ధ్వని వేగంపై ఉష్ణోగ్రత ప్రభావం ఉండదు
✗ D. ఒక పదార్థం ఘనపదార్థం నుండి వాయువుకు మారినప్పుడు ధ్వని వేగం పెరుగుతుంది

Q.17 A, B, C, D, E మరియు F అనే ఆరుగురు వ్యక్తులు వేర్వేరు మార్కులను సాధించారు. E అత్యల్ప మార్కులు సాధించిన రెండవ వ్యక్తి. B సాధించిన మార్కులు F కంటే తక్కువ, కానీ C కంటే ఎక్కువ. D అనువ్యక్తి E కంటే ఎక్కువ మార్కులు పొందలేదు. A సాధించిన మార్కులు F కంటే తక్కువ కాదు. అయితే B కంటే తక్కువ మార్కులు సాధించిన వ్యక్తులు ఎంతమంది ఉన్నారు?

Ans
✗ A. ఇద్దరు
✓ B. ముగ్గురు
✗ C. ఒకరు
✗ D. నలుగురు

Q.18 ఒక కుళాయి 7 గంటల్లో ఒక ట్యాంకుని నింపుతుంది. మరో కుళాయి 56 గంటల్లో పూర్తి ట్యాంకుని ఖాళీ చేస్తుంది. ప్రారంభంలో ట్యాంక్ ఖాళీగా ఉండి, రెండు కుళాయిలు కలిపి తెరవబడితే, ట్యాంక్ సగం నిండడానికి ఎంత సమయం పడుతుంది?

Ans
✗ A. 9
✓ B. 4
✗ C. 5
✗ D. 8

Q.19 సూక్ష్మీకరించండి:
$(48 \div 6 + 10 - 9 \times 2) + (15 \times 5 - 6)$

Ans
✗ A. -15
✗ B. 75
✗ C. 25
✓ D. 69

Q.20 ఏకరీతి వృత్తాకార చలనంలో 'త్వరణం' అనేది :

Ans
✗ A. వ్యాసార్ధం వెంబడి బయటి వైపునకు ఉంటుంది
✗ B. సున్నా ఉంటుంది
✓ C. వ్యాసార్ధం వెంబడి లోపలి వైపునకు ఉంటుంది
✗ D. పథానికి స్పర్శరేఖీయంగా ఉంటుంది

Q.21 'ఆధార బిందువు' మరియు 'ప్రయత్న బలాల' మధ్య భారమును కలిగి ఉండే 'లీవర్ రకం' ఏది?

Ans
✓ A. సెకండ్ క్లాస్ లీవర్
✗ B. ఫస్ట్ క్లాస్ లీవర్
✗ C. థర్డ్ క్లాస్ లీవర్
✗ D. ఫోర్త్ క్లాస్ లీవర్

Q.22 A, B, C, D, E మరియు F ఒకే భవనంలోని ఆరు వేర్వేరు అంతస్తులలో నివసిస్తున్నారు. భవనంలోని అత్యంత కింది అంతస్తుకు 1 అని, దాని పైన ఉన్న అంతస్తుకు 2 అని ఇలా అత్యంత పై అంతస్తుకు 6 అని సంఖ్యలు ఇవ్వబడ్డాయి. C మరియు F మధ్య ముగ్గురు వ్యక్తులు మాత్రమే నివసిస్తున్నారు. F కు తక్షణ పైన A నివసిస్తున్నాడు. A సరి సంఖ్య గల అంతస్తులో నివసిస్తున్నాడు. C అత్యంత కింది అంతస్తులో నివసించడం లేదు. D కి తక్షణ పైన B నివసిస్తున్నాడు. E ఏ అంతస్తులో నివసిస్తున్నాడు?

Ans
✗ A. అంతస్తు సంఖ్య 1
✓ B. అంతస్తు సంఖ్య 6
✗ C. అంతస్తు సంఖ్య 2
✗ D. అంతస్తు సంఖ్య 5

blackbook

Q.23 పూజ పాయింట్ A నుండి ప్రారంభమై ఉత్తరం వైపు 17 km డ్రైవ్ చేస్తుంది. తరువాత ఆమె కుడివైపు తిరిగి 15 km డ్రైవ్ చేసి, ఆపై ఎడమవైపు తిరిగి 19 km డ్రైవ్ చేసి మళ్ళీ కుడివైపు తిరిగి 18 km డ్రైవ్ చేస్తుంది. చివరిగా ఆమె కుడివైపు తిరిగి 36 km డ్రైవ్ చేసి పాయింట్ B వద్ద ఆగుతుంది. మళ్లీ పాయింట్ Aని చేరుకోవడానికి ఆమె ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశలో డ్రైవ్ చేయాలి? (పేర్కొనకపోతే తప్ప అన్ని మలుపులు 90-డిగ్రీల మలుపులు మాత్రమే.)

Ans

✗ A. దక్షిణం వైపు 32 km

✓ B. పశ్చిమం వైపు 33 km

✗ C. తూర్పు వైపు 30 km

✗ D. పశ్చిమం వైపు 31 km

Q.24 **Each letter in the word JUMBLED is arranged in the English alphabetical order. How many letters are there in the English alphabetical order between the letter which is second from the left and the one which is first from the right in the new letter cluster thus formed?**

Ans

✓ A. 16

✗ B. 17

✗ C. 15

✗ D. 19

Q.25 ఆరు వారాల క్విజ్‌ల తర్వాత, ఒక విద్యార్థి యొక్క సగటు స్కోరు 18 మార్కులుగా కలదు. ఆ క్విజ్‌లన్నింటిలో కలిపి ఆ విద్యార్థి సాధించిన మొత్తం స్కోరు ఎంత?

Ans

✗ A. 114

✗ B. 112

✓ C. 108

✗ D. 96

Q.26 మోకాలిలో దానిని వంచడానికి మరియు చాచడానికి వీలు కల్పించే కీలు ఏది?

Ans

✗ A. బంతి గిన్నె కీలు

✗ B. బొంగరపు కీలు

✗ C. కదలని కీలు

✓ D. మడతబందు కీలు

Q.27 ఈ ప్రశ్నలో, దిగువ ఇవ్వబడిన కోడ్లు మరియు అనుసరించే షరతుల ప్రకారం అక్షరాల కోడ్లను ఉపయోగించి సంఖ్య/చిహ్నం సమూహం కోడ్ చేయబడింది. షరతులను అనుసరించే కోడ్ల సరైన కలయిక మీ సమాధానం. షరతులేవీ వర్తించకపోతే, పట్టికలో ఇచ్చిన విధంగా సంబంధిత సంఖ్య/చిహ్నం కోసం కోడ్‌లను నేరుగా అనుసరించాలి.

సంఖ్య/చిహ్నం 9 @ % & 8 * 4 2 $ +

కోడ్ Q P I W N S Y D A G

షరతులు –
(i) మొదటి మూలకం ఒక చిహ్నం మరియు చివరి మూలకం ఒక సంఖ్య అయితే, వాటి కోడ్‌లను పరస్పరం మార్చండి.
(ii) రెండవ మరియు మూడవ మూలకాలు బేసి సంఖ్యలు అయితే, మూడవదాని కోడ్ ను రెండవదానికి కోడ్ లాగా కోడ్ చేయండి.
(iii) నాల్గవ మూలకం ఒక చిహ్నం మరియు ఐదవ మూలకం ఒక సంఖ్య అయితే, రెండింటినీ ©గా కోడ్ చేయండి.

ఈ క్రింది సమూహానికి కోడ్ ఏమిటి?
9 @ % & 8

Ans

✗ A. QPIWD

✗ B. GPIWN

✗ C. QPIWK

✓ D. QPI©©

blackbook

Q.28 ఈ క్రింది దానికి విలువ కట్టండి.

$$2 + (\sin A + \operatorname{cosec} A)^2 + (\cos A + \sec A)^2$$

Ans
- ✗ A. $\tan^2 A + \cot^2 A$
- ✗ B. $7 + \tan^2 A + \cot^2 A$
- ✓ C. $9 + \tan^2 A + \cot^2 A$
- ✗ D. $5 + \tan^2 A + \cot^2 A$

Q.29 AB రేఖ అనేది CD రేఖకు సమాంతరంగా కలదు. PQ అనే తిర్యగ్రేఖ AB మరియు CD లను వరుసగా E మరియు F బిందువుల వద్ద ఖండిస్తుంది మరియు ∠PEB = 25°. ∠BEG = 43° మరియు ∠GFE = 10° అయ్యేట్లు AB మరియు CD ల మధ్య G అనే బిందువు కలదు. అయిన ∠EGF కొలత ఎంత?

Ans
- ✗ A. 48°
- ✗ B. 70°
- ✓ C. 58°
- ✗ D. 43°

Q.30 మోహన్ పాయింట్ A నుండి బయలుదేరి ఉత్తరం వైపు 81 km డ్రైవ్ చేస్తాడు. అతను ఎడమవైపుకు తిరిగి 83 km డ్రైవ్ చేసి, తరువాత ఎడమవైపుకు తిరిగి 92 km డ్రైవ్ చేస్తాడు. తరువాత అతను ఎడమవైపుకు తిరిగి 94 km డ్రైవ్ చేస్తాడు. అతను చివరి ఎడమ మలుపు తీసుకుని, 11 km డ్రైవ్ చేసి, పాయింట్ P వద్ద ఆగతాడు. మళ్లీ పాయింట్ A కి చేరుకోవడానికి అతను ఎంత దూరం (అతి తక్కువ దూరం) మరియు ఏ దిశలో డ్రైవ్ చేయాలి? (పేర్కొనకపోతే అన్ని మలుపులు 90 డిగ్రీల మలుపులు మాత్రమే.)

Ans
- ✗ A. తూర్పుకు 13 km
- ✗ B. తూర్పుకు 12 km
- ✓ C. పశ్చిమానికి 11 km
- ✗ D. పశ్చిమానికి 10 km

Q.31 ఒకే రకమైన నోట్‌బుక్‌ల ధర స్థిరంగా ఉంటుంది. నోట్‌బుక్‌ల సంఖ్యకు, వాటి ధరకు మధ్య నిష్పత్తి 8 : 64 అయినచో, ₹40 విలువతో కొనుగోలు చేసేటప్పుడు కూడా అదే నిష్పత్తిని పాటిస్తే, ఎన్ని నోట్‌బుక్‌లను కొనవచ్చు?

Ans
- ✓ A. 5
- ✗ B. 4
- ✗ C. 6
- ✗ D. 7

Q.32 CHEMIST అనే పదంలోని ప్రతి అక్షరాన్ని ఆంగ్ల అక్షర క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని అక్షరాల స్థానం(లు) మారకుండా ఉంటాయి?

Ans
- ✗ A. ఒకటి
- ✗ B. ఏదీ లేదు
- ✓ C. మూడు
- ✗ D. రెండు

Q.33 BLASTED అనే పదంలోని ప్రతి అక్షరాన్ని ఆంగ్ల అక్షర క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని అక్షరాల స్థానం(లు) మారకుండా ఉంటాయి?

Ans
- ✗ A. రెండు
- ✗ B. ఒకటి
- ✓ C. ఏమీ లేదు
- ✗ D. మూడు

Blackbook

Q.34 F, G, H, M, N మరియు O లు ఒకే భవనంలోని ఆరు వేర్వేరు అంతస్తులలో నివసిస్తున్నారు. భవనంలోని దిగువ అంతస్తును 1 అని, దాని పైన ఉన్న అంతస్తును 2 అని లెక్కిస్తారు, అలా పై అంతస్తు వరకు 6 అని లెక్కిస్తారు.
G అనువ్యక్తి 4వ అంతస్తులో నివసిస్తాడు. G మరియు M మధ్య ఇద్దరు వ్యక్తులు మాత్రమే నివసిస్తున్నారు. G మరియు O మధ్య F మాత్రమే నివసిస్తాడు. H అనువ్యక్తి G కి తక్షణమే క్రింద నివసిస్తాడు. N మరియు O మధ్య ఎంతమంది వ్యక్తులు నివసిస్తున్నారు?

Ans
- ✔ A. ముగ్గురు
- ✘ B. నలుగురు
- ✘ C. ఇద్దరు
- ✘ D. ఒకరు

Q.35 భారత రాజ్యాంగ సవరణ విధానం క్రింది ఏ దేశపు రాజ్యాంగం నుండి అరువు తీసుకోబడింది?

Ans
- ✔ A. దక్షిణాఫ్రికా
- ✘ B. కెనడా
- ✘ C. జపాన్
- ✘ D. యునైటెడ్ కింగ్‌డమ్

Q.36 17 cm వ్యాసార్ధం కలిగిన ఒక వృత్తంలో, ఒక జ్యా దాని కేంద్రం నుండి 8 cm దూరంలో ఉన్నచో, ఆ జ్యా యొక్క పొడవు (cm లలో) ఎంత?

Ans
- ✔ A. 30
- ✘ B. 35
- ✘ C. 40
- ✘ D. 25

Q.37 ఇచ్చిన శ్రేణిలోని '?' స్థానంలో ఉండాల్సిన సంఖ్య ఏది?

23 30 41 48 59 ?

Ans
- ✘ A. 62
- ✔ B. 66
- ✘ C. 64
- ✘ D. 68

Q.38 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర-సమూహ జతల్లో మూడు ఒక నిర్దిష్ట మార్గంలో ఒకేలా ఉండడం ద్వారా ఒక సముదాయాన్ని ఏర్పరుస్తాయి. ఆ సముదాయానికి చెందని అక్షర-సమూహ జత ఏది?
(గమనిక: భిన్నమైనది హల్లులు/అచ్చుల సంఖ్య లేదా అక్షరాల సమూహంలో వాటి స్థానం ఆధారంగా ఉండదు)

Ans
- ✘ A. PL – GC
- ✘ B. VR – MI
- ✘ C. EA – VR
- ✔ D. LH – CZ

Q.39 ఇచ్చిన శ్రేణిలో '?' స్థానంలో ఏది రావాలి?

77 66 54 41 27 12 ?

Ans
- ✘ A. -1
- ✘ B. -5
- ✘ C. -3
- ✔ D. -4

elaeknook

Q.40 ఒకవేళ 15 sin y + cos y = $\sqrt{15}$ sin y అయినచో, tan y విలువను కనుగొనండి.

Ans

✗ A. $\frac{-15-\sqrt{15}}{215}$

✗ B. $\frac{-15-\sqrt{15}}{220}$

✗ C. $\frac{-16-\sqrt{15}}{210}$

✓ D. $\frac{-15-\sqrt{15}}{210}$

Q.41 లోహ నిష్కర్షణకు ముందు, ధాతువుల నుండి మలినాలను ఎందుకు తొలగిస్తారు?

Ans

✗ A. ధాతువును రంగురంగులగా చేయడానికి

✗ B. ధాతువు బరువును పెంచడానికి

✗ C. ధాతువు రుచిని మెరుగుపరచడానికి

✓ D. దాని నుండి శుద్ధమైన లోహాన్ని పొందడానికి

Q.42 ఒక నిర్దిష్ట తర్కాన్ని అనుసరిస్తూ 11 అనేది 120కి, అదే తర్కాన్ని అనుసరిస్తూ 12 అనేది 143కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరిస్తూ క్రింది వాటిలో 8 దేనికి సంబంధించినది?
(గమనిక: సంఖ్యలను విడి అంకెలుగా విడగొట్టకుండా, మొత్తం సంఖ్యలపై మాత్రమే పరిక్రియలను నిర్వహించాలి. ఉదా: 13కి కలపడం/13 నుంచి తీసివేయడం/13తో గుణించడం వంటి పరిక్రియలను 13పై చేయవచ్చు, కానీ 13 ని 1 మరియు 3 గా విడగొట్టి ఆపై 1 మరియు 3 లపై ప్రరిక్రియలను నిర్వహించడం అనుమతించబడదు.)

Ans

✗ A. 68

✗ B. 65

✓ C. 63

✗ D. 64

Q.43 B, E, G, R, U మరియు V ఒకే భవనంలోని ఆరు వేర్వేరు అంతస్తులలో నివసిస్తున్నారు. భవనంలోని అత్యంత దిగువ అంతస్తుకు 1 అని, దాని పై అంతస్తుకు 2 అని సంఖ్యలు ఇవ్వబడ్డాయి; ఇలాగే కొనసాగుతూ అత్యంత పై అంతస్తుకు 6 అని సంఖ్య ఇవ్వబడింది. E బేసి సంఖ్య గల అంతస్తులో నివసిస్తాడు, కానీ 5వ అంతస్తులో కాదు. E మరియు R లు నివసించే అంతస్తుల మొత్తం 5. R మరియు G మధ్య కేవలం ముగ్గురు వ్యక్తులు నివసిస్తున్నారు. Vకి తక్షణ పైన B నివసిస్తున్నాడు. Rకి కింద ఎంతమంది వ్యక్తులు నివసిస్తున్నారు?

Ans

✗ A. 3

✗ B. 2

✗ C. 4

✓ D. 1

Q.44 స్టాన్ మరియు బెనెడిక్ట్‌ల ప్రస్తుత వయస్సుల మొత్తం 74 సంవత్సరాలు. ఇప్పటినుండి నాలుగు సంవత్సరాల క్రితం, బెనెడిక్ట్ వయస్సు అప్పటికి స్టాన్ వయస్సులో సగం. ప్రస్తుతం స్టాన్ వయస్సు ఎంత (సంవత్సరాలలో)?

Ans

✗ A. 44

✗ B. 42

✓ C. 48

✗ D. 50

Blackbook

Q.45 ఏటవాలు ఎత్తు 40 cm మరియు ఎత్తు 32 cmలు గల ఒక క్రమ వృత్తాకార శంఖువు యొక్క వక్రతల వైశాల్యము (cm^2లలో) కనుగొనండి? (π = 3.14గా ఉపయోగించండి)

Ans
- ✗ A. 3034.4
- ✓ B. 3014.4
- ✗ C. 3024.4
- ✗ D. 3044.4

Q.46 M మరియు N అనే వ్యక్తులు నగరం A నుండి నగరం D వరకు, నగరాలు B మరియు C మీదుగా రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్నారు. వివిధ నగరాల మధ్య ప్రయాణానికి పట్టే సమయం ఇలా ఉంది: A నుండి Bకి 5 గంటలు, B నుండి Cకి 7 గంటలు మరియు C నుండి Dకి 9 గంటలు. వారి సగటు వేగం 20 m/s మరియు C నుండి Dకి గల దూరం 567 km. అలాగే, వారు A నుండి Bకి 25 m/s వేగంతో ప్రయాణిస్తారు. B మరియు C మధ్య దూరాన్ని 'L' మీటర్లుగా సూచిస్తే, $\sqrt{L-5000}$ విలువను కనుగొనండి.

Ans
- ✓ A. 700
- ✗ B. 600
- ✗ C. 500
- ✗ D. 200

Q.47 E, F, G, H, W, X మరియు Y అనే ఏడుగురు వ్యక్తులు ఒక వృత్తాకార బల్ల చుట్టూ, కేంద్రాభిముఖంగా కూర్చుని ఉన్నారు. E మరియు G ల ఇద్దరికీ Y తక్షణ పొరుగున ఉన్నాడు. F కు ఎడమవైపు మూడవ స్థానంలో G కూర్చున్నాడు. F కు తక్షణ ఎడమవైపున X కూర్చున్నాడు. G కు తక్షణ పొరుగున W లేడు. అయిన H కు కుడివైపున రెండవ స్థానంలో ఎవరు కూర్చున్నారు?

Ans
- ✓ A. F
- ✗ B. W
- ✗ C. G
- ✗ D. E

Q.48 'A' అంటే '÷', 'B' అంటే '×', 'C' అంటే '+' మరియు 'D' అంటే '−' అయితే, క్రింది సమీకరణంలోని ప్రశ్నార్థకం (?) స్థానంలో ఏది వస్తుంది?

2 D 19 C 48 A 27 B 45 = ?

Ans
- ✗ A. 61
- ✓ B. 63
- ✗ C. 65
- ✗ D. 64

Q.49 ఈ క్రింది అక్షరం మరియు చిహ్న శ్రేణిని చూడండి మరియు క్రింది ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. ఎడమ నుండి కుడికి మాత్రమే లెక్కించాలి.

(ఎడమ) O G # E A @ $ R & U Ω T £ D H ! Y (కుడి)

ప్రతిదాని ముందు తక్షణమే ఒక అచ్చు మరియు దాని తరువాత తక్షణమే ఒక చిహ్నం ఉన్నటువంటి అచ్చులు ఎన్ని ఉన్నాయి?

Ans
- ✓ A. ఒకటి
- ✗ B. ఏదీ లేదు
- ✗ C. మూడు
- ✗ D. రెండు

Q.50 మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047లో భాగంగా 2026 ప్రభుత్వ ప్రకటనలలో ప్రముఖంగా ప్రస్తావించబడిన విళింజమ్(Vizhinjam) అంతర్జాతీయ డీప్‌వాటర్ బహుళార్థక సీపోర్ట్(సముద్ర ఓడరేవు) ఏ రాష్ట్రంలో నెలకొని ఉంది?

Ans
✗ A. తమిళనాడు
✓ B. కేరళ
✗ C. కర్ణాటక
✗ D. ఆంధ్రప్రదేశ్

Q.51 వడ్డీ అర్థ-సాలీనా ఒకసారి లెక్కించే పద్ధతిలో, ఒక బ్యాంకు సంవత్సరానికి 12% చక్రవడ్డీతో కూడిన ఒక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని అందిస్తుంది. ఒక సంవత్సరానికి ₹10,000 పెట్టుబడి పెట్టినచో, మెచ్యూరిటీ మొత్తం (₹లో) ఎంత?

Ans
✗ A. 11,272
✓ B. 11,236
✗ C. 11,200
✗ D. 10,600

Q.52 క్రింద ఇవ్వబడిన కోడ్‌లు మరియు తరువాతి నిబంధనల ప్రకారం అక్షరాల కోడ్‌లను ఉపయోగించి సంఖ్యలు/చిహ్నాల సమూహం కోడ్ చేయబడ్డాయి. నిబంధనలను అనుసరించే కోడ్‌ల సరైన కలయికే మీ సమాధానం అవుతుంది. నిబంధనలు ఏవీ వర్తించకపోతే, సంబంధిత సంఖ్య/చిహ్నాల కోసం కోడ్‌లను పట్టికలో ఇచ్చిన విధంగా నేరుగా అనుసరించాలి.

సంఖ్య /చిహ్నం * ? + # 3 6 5 % @ 9

కోడ్ M E F D X Z B V P U

నిబంధనలు –
(i) మొదటి మూలకం ఒక చిహ్నం మరియు చివరి మూలకం ఒక సంఖ్య అయితే, మొదటి మరియు చివరి మూలకాల కోడ్‌లను పరస్పరం మార్చాలి.
(ii) రెండవ మరియు మూడవ మూలకాలు బేసి సంఖ్యలు అయితే, మూడవ మూలకానికి రెండవ మూలకం యొక్క కోడ్‌ను కేటాయించాలి.
(iii) నాలుగవ మూలకం ఒక చిహ్నం మరియు ఐదవ మూలకం ఒక సంఖ్య అయితే, నాలుగవ మరియు ఐదవ మూలకాలు రెండింటినీ © గా కోడ్ చేయాలి.

ఈ క్రింది సంఖ్య - చిహ్నాల సమూహం ఎలా కోడ్ చేయబడుతుంది?
*?+63

Ans
✗ A. PEFDX
✗ B. MEYDX
✗ C. MEFZX
✓ D. XEFZM

Q.53 క్రింది వాటిలో, ఇచ్చిన శ్రేణిని తార్కికంగా పూర్తిచేసి ప్రశ్నార్థకాన్ని (?) భర్తీ చేయు అక్షర-సంఖ్య సమూహం ఏది?

QLH36 PKG47 OJF58 NIE69 ?

Ans
✗ A. MGD80
✗ B. MGD81
✓ C. MHD80
✗ D. MHD81

Q.54 ఒక దుకాణదారుడు, ప్రకటిత ధర(మార్క్‌డ్ ప్రైస్) ₹5000గా ఉన్న ఒక వస్తువుపై 20% వాణిజ్య తగ్గింపు(ట్రేడ్ డిస్కౌంట్)ను ఇస్తున్నాడు. అంతేకాకుండా, నగదు రూపంలో చెల్లింపు చేస్తే తగ్గించిన ధరపై అదనంగా 5% నగదు తగ్గింపు(క్యాష్ డిస్కౌంట్)ను ఆయన అందిస్తున్నారు. నగదు రూపంలో చెల్లించాల్సిన తుది మొత్తం ఎంత?

Ans
✓ A. ₹3800
✗ B. ₹4000
✗ C. ₹4200
✗ D. ₹3500

black book

Q.55 ఈ ప్రశ్నలో, కింద ఇవ్వబడిన కోడ్‌లు మరియు తదుపరి షరతుల ఆధారంగా అక్షర కోడ్‌లను ఉపయోగించి ఒక సంఖ్యలు/చిహ్నాల సమూహానికి కోడ్ ఇవ్వబడింది. ఆ షరతులకు అనుగుణంగా ఉండే సరైన కోడ్‌ల కలయికే మీ సమాధానం. ఒకవేళ ఏ షరతులూ వర్తించకపోతే, పట్టికలో ఇచ్చిన విధంగా సంబంధిత సంఖ్య/చిహ్నం యొక్క కోడ్‌లను నేరుగా అనుసరించాలి.

సంఖ్య/చిహ్నం 1 # 6 @ 3 % 8 & 5 $ 2 + 94

కోడ్ HMBT KP AF URDWLQ

షరతులు –
(i) రెండవ మూలకం ఒక చిహ్నం అయితే, నాలుగవ మూలకాన్ని ©గా కోడ్ చేయండి.
(ii) నాలుగవ మూలకం ఒక చిహ్నం అయితే, రెండవ మూలకాన్ని ©గా కోడ్ చేయండి.
(iii) చివరి మూలకం ఒక చిహ్నం అయితే, మొదటి మూలకాన్ని ©గా కోడ్ చేయండి.

ఈ క్రింది సంఖ్యలు మరియు చిహ్నాల సమూహానికి కోడ్ ఏమిటి?
859@2

Ans
- ✔ A. A©LTD
- ✘ B. A©UTD
- ✘ C. AUUTD
- ✘ D. AUUTW

Q.56 ఒక నిర్దిష్ట పద్ధతిలో TU 8 అనేది YZ 17 కి సంబంధించినది. అదే పద్ధతిలో, PH 14 అనేది UM 23 కి సంబంధించినది. అదే తర్కాన్ని అనుసరిస్తూ ఈ క్రింది వాటిలో దేనికి KC 17 సంబంధించినది?

Ans
- ✔ A. PH 26
- ✘ B. PG 26
- ✘ C. OG 27
- ✘ D. OH 26

Q.57 ఒక ప్రశ్న తర్వాత (I) మరియు (II) అను సంఖ్యలతో రెండు ప్రకటనలు ఇవ్వబడ్డాయి. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఇచ్చిన ప్రకటనలలో అందించిన సమాచారం సరిపోతుందో లేదో మీరు నిర్ణయించాలి. రెండు ప్రకటనలను చదివి, సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

ప్రశ్న:
Y, S, D, L మరియు W అనే 5 కర్రలు వేర్వేరు పొడవులను కలిగి ఉన్నాయి, ఏ కర్ర అత్యంత పొడవుగా ఉంటుంది?

ప్రకటనలు:
(I) Y కర్ర S కంటే పొట్టిగా ఉంటుంది, కానీ D కంటే పొడవుగా ఉంటుంది. D కర్ర కేవలం ఒక కర్ర కంటే మాత్రమే పొడవుగా ఉంటుంది.
(II) L కర్ర W కంటే పొడవుగా ఉంటుంది.

Ans
- ✘ A. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి కేవలం ప్రకటన IIలోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ ప్రకటన Iలోని సమాచారం మాత్రమే సరిపోదు.
- ✘ B. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ప్రకటన I లోని సమాచారం మాత్రమే సరిపోతుంది, కానీ ప్రకటన II లోని సమాచారం మాత్రమే సరిపోదు.
- ✘ C. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలలోని సమాచారం కలిపి సరిపోతుంది (మరియు ప్రకటన I ఒకటి మాత్రమే లేదా ప్రకటన II ఒకటి మాత్రమే కాదు).
- ✔ D. ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి I మరియు II అనే రెండు ప్రకటనలలోని సమాచారం కలిపి కూడా **సరిపోదు**.

Q.58 ఆంగ్ల అక్షర క్రమం ఆధారంగా, క్రింది నాలుగు అక్షర జతలలో మూడు ఒక నిర్దిష్ట మార్గంలో ఒకేలా ఉండి, ఒక సముదాయంగా ఏర్పడుతాయి. ఆ సముదాయానికి చెందనిది ఏది?
(గమనిక: భిన్నమైనది హల్లులు/అచ్చుల సంఖ్య లేదా అక్షర సమూహాలలో వాటి స్థానం ఆధారంగా ఉండదు)

Ans
- ✘ A. JL–NP
- ✘ B. HJ–LN
- ✔ C. QS–TY
- ✘ D. BD–FH

black book

Q.59 ఈ కింది సంఖ్యలలో 9 మరియు 22 ల రెండింటిచే భాగించబడేది ఏది?

Ans
✗ A. 6464
✗ B. 5152
✗ C. 4642
✓ D. 5544

Q.60 7854132 సంఖ్యలో ప్రతి బేసి అంకెకు 2 కలిపి, ప్రతి సరి అంకె నుండి 1 తీసివేస్తే, ఆ విధంగా ఏర్పడిన సంఖ్యలో గరిష్ట మరియు కనిష్ట అంకెల మధ్య భేదం ఎంత?

Ans
✓ A. 8
✗ B. 5
✗ C. 6
✗ D. 7

Q.61 క్రింద ఇవ్వబడిన రెండు జతలు అనుసరించే అదే నమూనాను అనుసరించే జతను ఎంచుకోండి. రెండు జతలు ఒకే నమూనాని అనుసరిస్తాయి.

IHJ–FEG
JIK–GFH

Ans
✓ A. WVX–TSU
✗ B. WUV–TSU
✗ C. WUV–SRT
✗ D. WVX–SST

Q.62 ఈ ప్రశ్నలో, క్రింద ఇవ్వబడిన కోడ్‌లు మరియు తదుపరి షరతుల ఆధారంగా అక్షర కోడ్‌లను ఉపయోగించి ఒక సంఖ్యలు/చిహ్నాల సమూహానికి కోడ్ ఇవ్వబడింది. ఆ షరతులకు అనుగుణంగా ఉండే సరైన కోడ్‌ల కలయికే మీ సమాధానం. ఒకవేళ ఏ షరతులూ వర్తించకపోతే, పట్టికలో ఇచ్చిన విధంగా సంబంధిత సంఖ్య/చిహ్నం యొక్క కోడ్‌లను నేరుగా అనుసరించాలి.

సంఖ్య/చిహ్నం 6 $ 4 # @ 9 ! + 8 5

కోడ్ L K T D X Q I P V E

షరతులు –
(i) మొదటి మూలకం ఒక చిహ్నం మరియు చివరి మూలకం ఒక సంఖ్య అయితే, మొదటి మరియు చివరి మూలకాల కోడ్‌లను పరస్పరం మార్చండి.
(ii) రెండవ మరియు మూడవ మూలకాలు బేసి సంఖ్యలు అయితే, మూడవ మూలకాన్ని రెండవ మూలకం యొక్క కోడ్‌గా కోడ్ చేయండి.
(iii) నాల్గవ మూలకం ఒక చిహ్నం మరియు ఐదవ మూలకం ఒక సంఖ్య అయితే, రెండు మూలకాలను ©గా కోడ్ చేయండి.

ఈ క్రింది సంఖ్య-చిహ్నాల సమూహానికి కోడ్ ఏమిటి?
6 $4 #@

Ans
✗ A. LITDX
✓ B. LKTDX
✗ C. LKTDQ
✗ D. LKTFX

Q.63 **Refer to the following letter series and answer the question that follows. Counting to be done from left to right only.**
(Left) Z I I H U V U I I J W O L U Q L E P S E J E (Right)
How many such consonants are there, each of which is immediately preceded by a vowel and also immediately followed by a vowel?

Ans
✗ A. 6
✗ B. 3
✗ C. 5
✓ D. 4

blackbook

Q.64 If 'A' stands for '÷', 'B' stands for '×', 'C' stands for '+' and 'D' stands for '−', then what will come in place of the question mark (?) in the following equation?
13 D 95 C 8 B 270 A 18 = ?

Ans
✗ A. 31
✓ B. 38
✗ C. 32
✗ D. 34

Q.65 ఒక కారు యొక్క రేడియేటర్ 83% యాంటీఫ్రీజ్ ద్రావణాన్ని కలిగి ఉండాలి. ఒక వాహనదారుడు 13 లీటర్ల 33% యాంటీఫ్రీజ్ కలిగి ఉన్నాడు. అతను 83 % యాంటీఫ్రీజ్ ఉత్పత్తి చేయడానికి 95% యాంటీఫ్రీజ్ ద్రవం ఎన్ని లీటర్లని (2 దశాంశ స్థానాలకు సవరించండి) ద్రావణానికి కలపాలి?

Ans
✗ A. 49.14
✓ B. 54.17
✗ C. 56.14
✗ D. 50.39

Q.66 ఒక బహుభుజి అనేది సమాంతర చతుర్భుజం మరియు ట్రాపీజియం యొక్క కలయిక. సమాంతర చతుర్భుజం 16 cm భూమి మరియు 9 cm ఎత్తు కలిగి ఉండగా, ట్రాపీజియం 8 cm మరియు 12 cm కొలతలు గల సమాంతర భుజాలు మరియు 6 cm ఎత్తు కలిగి ఉంటుంది. బహుభుజి యొక్క మొత్తం వైశాల్యంలో ట్రాపీజియం ఎంత శాతాన్ని ఆక్రమించింది?

Ans
✓ A. $29\frac{21}{51}\%$
✗ B. $29\frac{23}{51}\%$
✗ C. $28\frac{21}{51}\%$
✗ D. $28\frac{23}{51}\%$

Q.67 ఇచ్చిన శ్రేణిలో '?' స్థానంలో ఏది ఉండాలి?

1 -1 -5 -13 -29 ?

Ans
✗ A. -60
✗ B. -62
✗ C. -65
✓ D. -61

Q.68 సంవత్సరానికి 10% చక్రవడ్డీని అందించే రెండు విద్యా పొదుపు పథకాలలో కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టారు. పథకం A వార్షికంగా చక్రవడ్డీని అందిస్తుంది, అయితే పథకం B అర్ధ-వార్షికంగా చక్రవడ్డీని అందిస్తుంది. ఒక సంవత్సరం తర్వాత, పథకం B కింద మెచ్యూరిటీ మొత్తం పథకం A కంటే ₹12.50 ఎక్కువగా ఉంది. అయిన అసలు సొమ్మును (₹ లలో) కనుగొనండి.

Ans
✗ A. 12,500
✓ B. 5,000
✗ C. 10,000
✗ D. 2,500

Q.69 ఒక వ్యక్తి 4 సంవత్సరాల పాటు సంవత్సరానికి 8% బారు వడ్డీ రేటుతో ₹56,500 పెట్టుబడి పెడతాడు. 4 సంవత్సరాల తర్వాత అతను అందుకునే మొత్తం ఎంత(₹ లలో)?

Ans
✗ A. 75,580
✗ B. 72,580
✓ C. 74,580
✗ D. 73,580

blackbook

Q.70 రెండు సంఖ్యల నిష్పత్తి 3 : 4. ఆ రెండు సంఖ్యలకు 10 కలిపితే, వాటి నిష్పత్తి 11 : 13 అవుతుంది. అందులోని అతిపెద్ద సంఖ్యను కనుగొనండి.

Ans
- ✗ A. 8
- ✓ B. 16
- ✗ C. 12
- ✗ D. 20

Q.71 ఒక పాఠశాలలోని 1500 మంది విద్యార్థులలో, 300 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు. X అభ్యర్థి చెల్లుబాటు అయ్యే ఓట్లలో 40% మరియు Y అభ్యర్థికి 28% ఓట్లు లభించాయి. అయిన X అభ్యర్థి మరియు Y అభ్యర్థి మధ్య ఓట్ల తేడా ఎంత?

Ans
- ✗ A. 120
- ✓ B. 144
- ✗ C. 240
- ✗ D. 348

Q.72 ఈ క్రింది వాటిలో మృత మరియు వ్యర్థ పదార్థాలను విచ్ఛిన్నం చేసే జీవులు ఉండే వర్గం ఏది?

Ans
- ✗ A. శాకాహారులు
- ✗ B. ఉత్పత్తిదారులు
- ✗ C. వినియోగదారులు
- ✓ D. విచ్ఛిన్నకారులు

Q.73 **Refer to the following letter and symbol series and answer the question that follows. Counting to be done from left to right only.**
(Left) B L © H D * # $ Y S V * £ Q $ I # X I & # I (Right)
How many such symbols are there, each of which is immediately preceded by a letter and also immediately followed by a letter?

Ans
- ✗ A. 6
- ✓ B. 3
- ✗ C. 4
- ✗ D. 5

Q.74 ఒక నిర్దిష్ట కోడ్ భాషలో, 'fight your fear' అనేది 'pw vq em'గా మరియు 'fear blocks growth' అనేది 'hj bk pw'గా కోడ్ చేయబడుతుంది. ఇచ్చిన భాషలో 'fear' కి గల కోడ్ ఏమిటి?

Ans
- ✗ A. hj
- ✗ B. em
- ✗ C. vq
- ✓ D. pw

Q.75 ఈ ప్రశ్న క్రింద ఇవ్వబడిన ఐదు, మూడు అంకెల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది.
(ఎడమ) 214 785 698 759 472 (కుడి)
(ఉదాహరణ: 697 – మొదటి అంకె = 6, రెండవ అంకె = 9 మరియు మూడవ అంకె = 7)
(గమనిక: అన్ని లెక్కింపులు ఎడమ నుండి కుడికి చేయాలి.)

సంఖ్యలన్నింటినీ ఆరోహణ క్రమంలో అమర్చినట్లయితే, ఎన్ని సంఖ్యల స్థానాలు మారకుండా ఉంటాయి?

Ans
- ✗ A. 4
- ✗ B. 2
- ✗ C. 1
- ✓ D. 3

blackbook